ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం, జులై 22, 2026

కాంగ్రెస్ లొల్లిపై కిషన్ రెడ్డి ఫైర్..

బీజేపీ నేతల అరెస్ట్‌ను ఖండిస్తూ సవాల్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: మోదీ సారు ఇంటి ముందర కాంగ్రెస్ చేసిన కుట్రలను నిరసిస్తూ, హైదరాబాద్ బీజేపీ ఆఫీసు ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించింద్రు.

కాంగ్రెస్ తీరు చూస్తుంటే 'గురివింద గింజ' సామెత గుర్తొస్తోందని, వారి దివాళాకోరుతనానికి ఇది పక్కా నిదర్శనమని ఎద్దేవా చేసింద్రు. నీట్ పేపర్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం రెడీగా ఉన్నా, కాంగ్రెసే పారిపోతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డడు.

ఇప్పటికే దోషులను కోర్టు ముందు నిలబెట్టామని, తప్పు చేసినోళ్లకు ఖచ్చితంగా శిక్ష పడేలా కేంద్ర సర్కార్ చర్యలు తీసుకుంటదని కిషన్ రెడ్డి సారు క్లియర్ గ చెప్పిండు.

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు పాల్పడలేదట.. వైద్యుల ప్రకటనతో కొత్త ట్విస్ట్ 2

విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు.. ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్ 2

దేశ వ్యవస్థ అక్రమాలకు అడ్డాగా మారింది- ఈ దశాబ్దంలో 152 పరీక్షల పత్రాలు లీక్ : రాహుల్ గాంధీ 2

క్యాబ్ ఎక్కిన జోడి.. వెనక సీట్లో నుంచి ఆ సౌండ్స్.. డ్రైవర్ తిరిగి చూస్తే..! 3

పేదోడికి ఇల్లు ధమాకానా?.. పైసా వసూల్ డ్రామానా?

- హైదరాబాద్‌లో నవాబు సీన్.. ఇంట్లో చూస్తే పైసల్లేని ఖాళీ సీన్!
- ఏడాదిలోనే 10 ఫ్లోర్లు.. ఇది ఇందిరమ్మ మ్యాజికా? రాజకీయ స్టంటా?
- 'ఫ్రీ' అని ఎస్కేప్.. '6 లక్షల' బాదుడే ఆన్ ది స్పాట్!
- సర్కార్‌కి ధమాకా.. ప్రతిపక్షాలకు లొల్లి కాకా!
- ఇందిరమ్మ ఇండ్లు.. అసలు లొల్లి ఏంది?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: 'క్యూర్' పరిధిలో ప్లానింగ్ షురువైన ఇందిరమ్మ ఇండ్ల పంచాయితీ ఇప్పుడు హైదరాబాద్‌ల యాడచూసినా 'హై వోల్టేజ్' మంటలు పుట్టిస్తోంది..

ఒక పక్క సర్కార్ బడా బడా ముచ్చట్లు చెప్తుంటే, ఇంకో పక్క ప్రతిపక్షాలు "ఇదేంది భాయ్.. పేదోళ్ల జేబులు గుల్ల చేస్తున్నరు" అని కస్సుబుస్సులాడుతున్నారు. గల్లీలల్ల, చాయ్ హోటళ్ల కాడా యాడ చూసినా ఇదే ముచ్చట నడుస్తోంది.

సర్కార్ సైడ్ సీన్.. 'మా దిల్ బడా.. పేదోడే నవాబ్!'

రైట్ నౌ సీన్‌లో ఉన్న కాంగ్రెస్ సర్కార్ మాత్రం "మేం చేసిందే అసలైన మ్యాజిక్!" అని రొమ్ము విరుచుకుంటోంది. వాళ్ల వర్షం చూస్తే..షిఫ్టింగ్ బంద్.. సిటీలనే ల్యాండ్ అంటూ "పోయినోళ్లు పేదోళ్లను అడవికి పంపినట్టు ఊరి చివరకు గత ప్రభుత్వం తోసేస్తే.. మేం మాత్రం సిటీ నడిబొడ్డుల, గజం రూ.2-3 లక్షలు పలికే ప్రైమ్ ఏరియాలనే 10 ఫ్లోర్ల గగనతలాలు కడుతున్నాం అని సర్కార్ ఖుష్ అవుతోంది.

లబ్ధిదారులకు ఉచితంగా ఒక్కో ఫ్లాట్‌కు దాదాపు రూ.40 నుంచి 60 లక్షల విలువైన జమీన్ దక్కేలా చేస్తున్నామని చెబుతోంది.ఇగ.. మేం ఊరికే ముచ్చట్లు చెప్పట్లే.. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి పక్కగా రూ.5 లక్షల సబ్సిడీ బాట పట్టిస్తున్నాం అని బడాయి మాటలు చెబుతోంది...

విపక్షాల రివర్స్ అటాక్.. 'ఇది స్కీమా? లేక గిఫ్ట్ ప్యాక్ చేసిన స్కామా?'

ఇక బీఆర్ఎస్, బీజేపీ సర్కార్ ఇస్తున్న డోస్‌కు గట్టిగానే రివర్స్ కౌంటర్ ఇస్తున్నాయి..సబ్సిడీ ఐదు లక్షలిస్తే సరిపోతుందా ..మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడే తెచ్చుకోవాలంటే గిట్లెక్కడి న్యాయం.. రోజూ కూలీ చేసుకునే పేదోడు అంత భారీ పైసలు ఎక్కడ్నుంచి తెస్తాడు అని నిలదీస్తున్నయి. ఇగ ..అప్లికేషన్ లొల్లి చూస్తే దరఖాస్తు ఫీజు రూ.100, టోకెన్ అడ్వాన్స్ పేరుతో జనం దగ్గర రూ.10వేలు గుంజడం ఏంది అసలు.. ఉచితంగా ఇండ్లు ఇస్తామని ఊదరగొట్టి, ఇప్పుడు జేబులు ఖాళీ చేయిస్తారా అని ఫైర్ అవుతున్నయి.ఇగ...ఆశలు పెట్టుకున్నోళ్లు లక్షల్లో ఉంటే, పంపిణీకి మాత్రం కేవలం 7,680 ఫ్లాట్లకే నోటిఫికేషన్ విడుదలై మండిపడుతున్నయి.

పబ్లిక్ టాక్.. 'ఆగస్టు నాటికి కట్టుడంటే జరా షాకింగే!'

ఇక మన గల్లీలల్ల పబ్లిక్ మైండ్ వాయిస్ వింటే అంతా సస్పెన్స్ ..వంద గజాల చిన్న ఇల్లు కట్టడానికే ఆరు నెలలు సావాలె.. అలాంటిది ఒక్కో నియోజకవర్గంలో ఏడాది లోపే 10 ఫ్లోర్లు, 480 ప్లాట్లు కట్టేస్తామంటే నమ్మేదెట్లా బాస్ అని పబ్లిక్ సోంచాయిస్తున్నరు.ఎలక్షన్ల ముందు ఎల్2 కింద ఇందిరమ్మ ఇండ్లు ఫ్రీగా ఇస్తామని అప్పుడు దండాలు పెట్టారు. ఇప్పుడు టోకెన్ అడ్వాన్స్, బెనిఫిషియరీ షేర్లంటూ ఈ కొత్త మెలకలు పెడుతురా అంటూ 'ఇందిరమ్మ రాజ్యం' అంటే ఇదేనా?" అని బీదోళ్లు నెత్తి గోక్కుంటూ క్వచ్చన్ చేస్తున్నరు.ఇగ ..ఆఖరుకి కట్ చేస్తే.. సర్కార్ చెప్పేది నిజమై పేదోడు నవాబ్ అయితడా..? లేక విపక్షాలు చెప్తున్నట్టు పేదోడికి ఇది తీరని అప్పుల భారం అయితతా..? అనేది రాబోయే రోజుల్లో తేలాల్సిందే..

ఢిల్లీల లొల్లికి గాంధీ భవన్ ముట్టడి..

బరాబర్ లెక్క తేలుస్తామన్న దీపక్ రెడ్డి దండు..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 22: ఢిల్లీల ప్రధాని మోదీ సారు ఇంటి ముందర కాంగ్రెస్ చేసిన లొల్లికి నిరసనగా, ఇయ్యాల బిజెపి నాయకులు గాంధీ భవన్‌ను ముట్టడించి రచ్చ రచ్చ చేసింద్రు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకెల దీపక్ రెడ్డితో పాటు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి కాంగ్రెస్‌కి గట్టి సవాల్ విసిరింద్రు. గాంధీ భవన్ వైపు దూసుకెళుతున్న లంకెల దీపక్ రెడ్డి, మిగిలిన నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించింద్రు.ఈ సందర్భంగా దీపక్ రెడ్డి గట్టిగా మాట్లాడి.. "మా మోదీ సార్ పరువును దునియా మొత్తం దేశం నిలబెడితే, రాహుల్ గాంధీ అండ్ కో రాజ్యాంగ పదవులను కించపరుస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నరని మండిపడిండు..

ఢిల్లీ దాకా జర్నలిస్టుల స్లోగన్..

'ఛలో పార్లమెంట్'కు పెన్నుల దండు రెడీ..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 22: జర్నలిస్టుల గోస కేంద్రం ఖాతరు చేయడం లేదని, ఈ నెల 27న ఢిల్లీలో "ఛలో పార్లమెంట్" పోరుబాట పడుతున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) లీడర్లు గట్టిగా సెప్పింద్రు. హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్ ఆఫీసుల మామిడి సోమయ్య, శ్రీనివాస్ అండ్ టీమ్ 'ఛలో పార్లమెంట్' పోస్టర్‌ను లాంచ్ చేసింద్రు.

కోవిడ్ అప్పుడు బంద్ చేసిన రైల్వే యాభై శాతం రాయితీని మళ్లీ స్టార్ట్ చేయాలె.. రిటైర్డ్ జర్నలిస్టులకు నేషనల్ పెన్షన్ అందించాలని గట్టిగ పట్టుపట్టింద్రు. ప్రెస్ కౌన్సిల్ జాగలో 'నేషనల్ మీడియా కమీషన్' పెట్టి, జర్నలిస్టులపై దాడులు ఆపడానికి చట్టం తేవలేని డిమాండ్ చేసింద్రు. డిజిటల్, ఎలక్ట్రానిక్ మీడియాకు రూల్స్ పక్కా చేసి, ఇండ్ల జాగల పంచాయితీ తీర్చాలని నినదించింద్రు. ఈ నెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర దర్నా చేసి, కేంద్ర మంత్రులకు లెటర్లు ఇచ్చి సీన్ క్లియర్ చేస్తమని గట్టిగనే చెప్రింద్రు...

లాఠీలు మాకు లెక్కే కాదు.. దేశాన్ని దోస్తే చూస్తూ ఊరుకోం

- సీఎం రేవంత్ రచ్చ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై కేంద్ర సర్కార్, పోలీసులు జరిపిన పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గర్జించింద్రు. ఇయ్యాల కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాల జరిగిన ధర్నా కార్యక్రమానికి హాజరై బిజెపి మార్క్ రాజకీయంపై నిప్పులు చెరిగింద్రు.

నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలను బీజేపీ నాయకులు బజార్న పడేసింద్రని మండిపడ్డడు. పేపర్లు అమ్ముకున్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను జైల్లో పెట్టాల్సింది పోయి, న్యాయం అడిగిన విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయించడం ఏంది అని ఫైర్ అయ్యింద్రు. "కాంగ్రెస్‌కు లాఠీలు, దెబ్బలు కొత్తేం కాదు.. దేశాన్ని దోచుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అని హెచ్చరించింద్రు.

గోడ దూకినోళ్ల కథ ఆగస్టు 12కే..

హైకోర్టుల తేలని పంచాయితీ.!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: కారెక్కి గెలిచి కాంగ్రెస్ చేయి పట్టుకున్న ఎమ్మెల్యేల సీటు ఊడగొట్టాలని బీఆర్ఎస్, బీజేపీ వేసిన పిటిషన్లపై ఇయ్యాల తెలంగాణ హైకోర్టులో పెద్ద ఎత్తున విచారణ జరిగింది. కాకపోతే ఈ లొల్లి ముచ్చట ఆగష్టు వాయిదా పడి, తదుపరి విచారణ 12కి పోయింది.స్పీకర్ ఆఫీస్ నుంచి తనకు ఎలాంటి రికార్డులు ఇయ్యలేదని బీఆర్ఎస్ లాయర్లు కోర్టు దృష్టికి తెస్తే.. రికార్డులు కోర్టు ముందుంచేందుకు కాస్త టైం కావాలని స్పీకర్ ట్రైబ్యునల్ లాయర్ రిక్వెస్ట్ చేసిండు. స్పీకర్ ఆఫీస్‌కు ఇంకొంచెం టైం ఇస్తూ, తదుపరి రచ్చను ఆగస్టు 12కి పోస్ట్‌పోన్ చేసింది.

బండి దొంగ ఖేల్ ఖతం.. అంబర్‌పేట పోలీసుల దెబ్బకు బొమ్మ ఖతం!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 22: సెక్యూరిటీ గార్డ్ అవతారమెత్తి బండ్లు లేపేసే షేక్ సద్దాం అనే దొంగగాడిని అంబర్‌పేట క్రైమ్ టీమ్ గోల్నాక డీ-మార్ట్ దగ్గర మాటేసి గట్టిగ పట్టుకుంది.

నిజామాబాద్‌కి చెందిన ఈ ఘనాపాటీ గాడు.. బాగ్ అంబర్‌పేట్‌ల లోక్ మోహన్ హోండా యునికార్న్ ఓ బండి లేపేసిండు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా మూర్తి , అడిషనల్ డీసీపీ జె. నరసయ్య, ఓయూ డివిజన్ ఏసీపీ జి. జగన్ పర్యవేక్షణలో.. అంబర్‌పేట్ ఇన్స్పెక్టర్ టి. కిరణ్ కుమార్, డీఐ మహ్మద్ హఫీజుద్దీన్ అండ్ క్రైమ్ టీమ్ వీడి గుట్టు రట్టు చేసింద్రు. పోలీసులు తమదైన స్టైల్లో విచారించేసరికి అంబర్‌పేట్, కాచిగూడ, నార్సింగి, గోల్కొండ, మీర్‌చౌక్ పీఎస్లల్ల

చోరీల లెక్కలు కక్కాడు.వీడి దగ్గర్నుంచి 4 బైక్‌లు, దేవుడి విగ్రహాలు స్వాధీనం చేసుకున్నామని మెత్తం ముచ్చటన ఏసీపీ జి. జగన్ ప్రెస్ మీట్‌లో పూసగుచ్చినట్లు చెప్పిండు.

ఖేలో ఇండియాకి కేక రేపే ఏర్పాట్లు..

స్పోర్ట్స్ మైదానాల్లో 'సాయి' అధికారుల జల్లెడ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: తెలంగాణల జరుగబోయే 8వ ఎడిషన్ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026' కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయి) ఆఫీసర్లు బుధవారం నాడు ఫీల్డ్‌లోకి దిగింద్రు. మల్కాజ్‌గిరి-మేడ్చల్, కరీంనగర్, హనుమకొండ జిల్లాల్లో తిరుగుతూ క్రీడా మైదానాలను జల్లెడ పట్టింద్రు. 'సాయి' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ జ్యోతి మేడమ్‌తో పాటు మధు హర్ష, గోపాల్, మోహిత్ అండ్ టీమ్.. హకీంపేట్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూళ్లు, శాతవాహన యూనీవర్సిటీ, అంబేద్కర్ స్టేడియంలను పరిశీలించింద్రు. ప్లేయర్లు, ఆఫీసర్లకు సౌకర్యాలు ఎట్లున్నయో చెక్ చేసి, అవసరమున్న దగ్గర రిపేర్లు, కొత్త ఏర్పాట్లు స్పీడప్ చేయాలని లోకల్ ఆఫీసర్లు రవీందర్, రవితేజ, అశోక్ కుమార్‌లకు ఆర్డర్లేసింద్రు.

ఆదిలాబాద్ సీసీఐ సీన్ ఏంది రేవంత్ అన్న?..

లెటర్ రాసి సూటిగా అడిగిన కేటీఆర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కంపెనీని మళ్లీ స్టార్ట్ చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా క్లారిటీ ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేసింద్రు. సీసీఐని తెరువుడు అనేది ఏదో మామూలు ముచ్చట కాదని, అది వేలాది కుటుంబాల పొట్టకూటి తిప్పలని, ఆదిలాబాద్ ఫ్యూచర్ కి సంబంధించిన పెద్ద

విషయమని సెప్పింద్రు. ఈ విషయంలో ప్రభుత్వం ఏం డిసిషన్ తీసుకుంటుందో తేల్చాలని కోరుతూ ఇయ్యాల సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఓ ఘాటైన బహిరంగ లేఖ రాసిండు. సీసీఐ ఓపెన్ అయితేనే అక్కడ ఉపాధి పెరిగి ప్రాంతం డెవలప్ అవుతదని, సర్కార్ వెంటనే స్పందించాలని పట్టుపట్టిండు..

ఎల్లుండి స్కూల్స్, కాలేజీలు బంద్..

ఎన్టీఏ లీకేజీల పంచాయితీ..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: కేంద్ర సర్కార్ నీట్ పరీక్షల లొల్లితో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని స్టూడెంట్ యూనియన్ ఐక్యవేదిక ఆగ్రహంతో ఊగిపోయింది. ఎన్టీఏ ఏజెన్సీ చేసిన దందాలు, పేపర్ లీకేజీల గందరగోళానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ వరుస వైఫల్యాలపై సమరశంఖం పూరిస్తూ.. ఎల్లుండి 24వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింద్రు. హైదరాబాద్‌లో మాట్లాడిన లీడర్లు.. బడి, కాలేజీ అనే తేడా లేకుండా స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు బంద్ పాటిచ్చి, తల్లిదండ్రులు, సార్లు అందరూ ఈ పోరాటానికి ఫుల్ సపోర్ట్ ఇచ్చి సక్సెస్ కోరింద్రు.

కుప్పకూలిన మార్కెట్లు.. 715 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ భారీ నష్టాలతో ముగిశాయి. రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ముడిచమురు ధరలు పెరగడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో సెన్సెక్స్ 715.06 పాయింట్లు (0.92 శాతం) పతనమై 76,755.05 వద్ద ముగియగా, నిఫ్టీ 191.45 పాయింట్లు (0.79 శాతం) కోల్పోయి 23,996.25 వద్ద స్థిరపడింది. దీంతో కీలకమైన 24,000 స్థాయి దిగువకు నిఫ్టీ చేరింది. మార్కెట్ నిపుణుల ప్రకారం నిఫ్టీకి 24,200 స్థాయి కీలక నిరోధంగా మారింది. ఈ స్థాయిని దాటితేనే మార్కెట్లో మళ్లీ కొనుగోళ్ల జోరు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు 24,000 దిగువన కొనసాగితే మరింత అమ్మకాల ఒత్తిడి పెరిగి నిఫ్టీ 23,900-23,800 స్థాయుల వరకు పడిపోయే అవకాశముందని అంచనా వేస్తున్నారు. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్..

బియ్యం సేకరణపై మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: తెలంగాణ రైతులకు ఊరటనిచ్చే కీలక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26కు సంబంధించి తెలంగాణ నుంచి సేకరించే బియ్యం పరిమాణాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అంటే అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరించేందుకు అనుమతి ఇచ్చింది. ఇది సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి సమానమని కేంద్రం పేర్కొంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈసారి ధాన్యం ఉత్పత్తి పెరిగే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి జూలై 8న కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి బియ్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

టీజీ రెడ్కో డీఈ ముత్యం వెంకటరమణ ఇంట్లో ఏసీబీ సోదాలు

- అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైనే!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గత ఏడాది కాలంగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఏసీబీ, వరుస దాడుల చేస్తోంది. ఈ క్రమంలో భారీ మొత్తంలో అక్రమ సొత్తు వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పలువురు అధికారులపై నమోదైన అక్రమాస్తుల కేసులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

ఏసీబీ తనిఖీలు చేపట్టిన అనేక ప్రాంతాల్లో అవినీతి అధికారుల అక్రమ ఆస్తుల చిట్టా 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా.

ఇటీవల కాలంలో భారీగా అక్రమాస్తులు కూడబెట్టిన ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారులపై దాడులు నిర్వహించి, కోట్లాది రూపాయల ఆస్తులను వెలికితీస్తూ వస్తోంది.



ఇవాళ ఉదయం నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. భారీగా నగదు, అక్రమ ఆస్తులను గుర్తించారు.

కాంగ్రెస్ చలో లోక్‌భవన్ ఉద్రిక్తం

- పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: ఢిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దిల్లీలో నిన్న రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకేళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు.

దేశ వ్యవస్థ అక్రమాలకు అడ్డాగా మారింది

ఈ దశాబ్దంలో 152 పరీక్షల పత్రాలు లీక్

రాహుల్ గాంధీ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరుగాంచిన మన దేశ విద్యా వ్యవస్థ, నేడు అక్రమాలకు నిలయంగా మారిందని కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. శాంతియుతంగా

నిరసన తెలుపుతున్న వారిపై లాఠీఛార్జి చేయడం దారుణమన్నారు. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని, డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే యువత కోరుతోందని తెలిపారు. దశాబ్దకాలంలో 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయని, 7.50 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎంత నష్టపోయినా, ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదని మండిపడ్డారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు..

ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ రాజధానిలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా ఉపయోగించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు.

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు పాల్పడలేదట..

వైద్యుల ప్రకటనతో కొత్త ట్విస్ట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపుల కేసు సంచలనంగా మారగా.. సదరు ట్రైనీ ఐపీఎస్ అధికారిణి నుంచి లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించగా.. అతడు ఎర్రగడ్డలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వార్తలు వచ్చాయని తెలిసిందే. ఈ కేసులో ఊహించని ట్విస్ట్ నెలకొంది. ఉదయ్ కృష్ణారెడ్డి అసలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని, అధికంగా మద్యం సేవించడంతో స్పృహ కోల్పోయాడని తాజాగా వైద్యులు ప్రకటించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మేమిద్దరం ప్రేమించుకున్నాం.. పెళ్లి చేసుకోవాలను కున్నాం, ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఇప్పటికే హైకోర్టులో దాఖలు చేయగా.. పిటిషన్‌లో కీలక విషయా లను వెల్లడించారు. తనపై ఫిర్యాదు చేసిన మహిళా ఐపీఎస్ అధికారితో ముస్సోరిలో శిక్షణ పొందుతున్న

సమయంలో ప్రేమలో ఉన్నానని, ఇద్దరం మానసికంగా, శారీరకంగా సన్నిహితంగా ఉన్నామని, సర్వీస్‌లో చేరిన తర్వాత పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని ఉదయ్ కృష్ణారెడ్డి కోర్టుకు తెలిపాడు. అయితే తనకు మరో యువతితో సంబంధం ఉందనే అనుమానంతో ఆమె మే నెలలో ఓ ఐఏఎస్ అధికారిని వివాహం చేసుకుందని ఉదయ్ కృష్ణారెడ్డి వెల్లడించాడు.

మా టైమ్ వేస్ట్ చేయకండి

- విద్యార్థులపై పోలీసుల దాడిపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నో

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: నీట్ పేపర్ లీకేజీ వివాదంపై నిరసనలు చేపట్టిన విద్యార్థులపై పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ, దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీనిపై అత్యవసరంగా విచారణ చేపట్టడం కుదరదని తేల్చిచెప్పింది. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) దిల్లీలో నిరసనలు చేపట్టింది. దీనితో పోలీసులు వారిని చెదరగొట్టారు. దీనిని వ్యతిరేకిస్తూ ఒక లాయర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై అత్యవసరంగా విచారణ చేపట్టాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, వి.మోహన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, "మా సమయాన్ని వృథా చేయకండి. మీ సమయాన్ని కూడా వృథా చేసుకోకండి" అని హితవు పలికారు.

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ డ్రామాలే: బండి సంజయ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 22: నీట్ వివాదం, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆందోళన డ్రామాలకు తెరదీసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం అది బీజేపీకే లాభమని, ఆయన తమ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. ప్రధాని నివాసం వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకే పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారని, నీట్ అంశంపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే, రాహుల్ కాబోయే ప్రధాని అని రేవంత్ రెడ్డి అనడం పెద్ద జోక్ అని కొట్టిపారేశారు.



నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయడమే ఏకైక పరిష్కారం..

నిరసనలకు మద్దతు ప్రకటించిన సీఎం విజయ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థులు, ప్రజల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా గౌరవించాలని తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయడమే ఈ సమస్యకు ఉన్న ఏకైక పరిష్కారమని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీక్ అంశంపై దిల్లీలో ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనకు విజయ్ తన పార్టీ తరఫున మద్దతు ప్రకటించారు. దిల్లీలో నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన విజయ్, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని చెప్పారు. నీట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని తాము ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామని విజయ్ పునరుద్ఘాటించారు. వైద్యవిద్యను రాష్ట్ర జాబితాలో చేర్చడం ఈ సమస్యకున్న శాశ్వత పరిష్కారమని వెల్లడించారు. ఇందుకు న్యాయపరంగా ఏవైనా అడ్డంకులుంటే వాటిని తొలగించే వరకు తాత్కాలికంగా ప్రత్యేక విధానాన్ని తీసుకురావాలని విజయ్ సూచించారు.

మధ్యవర్తిత్వం చేశాం కదా $10 బిలియన్లు ఇవ్వండి..

అమెరికాను కోరిన పాకిస్తాన్.

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న పాకిస్తాన్, అమెరికా నుంచి 10 బిలియన్ డాలర్లు ఆర్థిక సహాయాన్ని కోరినట్లు వార్తాసంస్థ రాయిటర్స్ వెల్లడించింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్‌కు పంపిన ప్రతిపాదనలో ఐదేళ్ల కాలపరిమితితో 'బైలేటరల్ ఎక్స్ఛేంజ్ స్టెబిలైజేషన్ సపోర్ట్ ఫెసిలిటీ' కింద 10 బిలియన్ డాలర్ల సహాయాన్ని కోరినట్లు నివేదిక పేర్కొంది. ఇప్పటికే పాకిస్తాన్ ఐఎంఎఫ్ నుంచి 7 బిలియన్ డాలర్ల రుణం కోరింది. ఐఎంఎఫ్ షరతుల ప్రకారం పన్నుల పెంపు, ప్రభుత్వ వ్యయ నియంత్రణ, నిర్మాణాత్మక సంస్కరణల్ని చేపట్టింది. అయినప్పటికీ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి కొనసాగుతోంది. అమెరికా సాయం అందిస్తే పాకిస్తాన్ విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు పాక్ కరెన్సీపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. ఐఎంఎఫ్ వంటి ఆర్థిక సంస్థలపై ఆధారపడటం కొంత వరకు తగ్గుతుందని పాకిస్తాన్ భావిస్తోంది.

పార్లమెంట్‌కు నల్ల దుస్తుల్లో విపక్షాలు..

పోలీసుల దౌర్జన్యంపై ఆగ్రహం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: ప్రధాని అధికారిక నివాసం వద్ద మంగళవారం జరిగిన హైడ్రామా అనంతరం, బుధవారం ఇండియా కూటమి ఎంపీలు తమ నిరసనను తీవ్రతరం చేశారు. పోలీసుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ ఎంపీలందరూ నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్‌కు చేరుకున్నారు. పార్లమెంట్ వెలుపల గుమిగూడిన విపక్ష నేతలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన 'చలో సంసద్' మార్చ్‌కు

మద్దతుగా నిన్న విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ క్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు ఇండియా కూటమి నేతలు ప్రధాని నివాసం వద్ద నిరసనకు యత్నించారు. అయితే, పోలీసులు వారిని బలవంతంగా అదుపులోకి తీసుకుని వ్యాన్లు, బస్సుల్లో తరలించారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.

నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చకు సిద్ధం

- మూడు రోజులుగా అదే చెబుతున్నాం: రిజిజు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో స్పష్టం చేశారు. గత మూడు రోజులుగా తాము ఇదే విషయాన్ని చెబుతున్నామని గుర్తు చేశారు. అయితే, పార్లమెంట్ నిబంధనల ప్రకారమే ఈ చర్చ జరగాలని స్పష్టం చేశారు. అన్ని పార్టీల సభా పక్ష నేతలతో మాట్లాడిన తర్వాతే అసలు చర్చ ఎప్పుడు జరగాలి? ఎంత సమయం కేటాయించాలి? ఏ నిబంధన కింద చేపట్టాలనేది నిర్ణయించాలన్నారు. దేశ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సభలో నిర్మాణాత్మకమైన, అర్థవంతమైన చర్చ జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని కిరణ్ రిజిజు వివరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు.. సచ్చినట్టు యాక్టింగ్ చేసి
శవపేటికల పండుకున్నడు!

ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: చైనాలో ఒకడు ఫుల్లుగా తాగేసి బండి తోలి పోలీసోళ్లకు దొరికిపోయిండు. జైలుకి పోతానేమో అని భయపడి 'నెక్స్ట్ లెవల్' ప్లాన్ వేసిండు భాయ్..పోలీసోళ్ల కళ్లు గప్పడానికి సొంతంగా శవపేటిక కొనుక్కొని, తానే చచ్చిపోయినట్టు ఊరంతా లొల్లి చేసి, శవపేటికల పండుకుని, ఆ తర్వాత పక్క ఊరికి పారిపోయిండు.కానీ పోలీసోళ్లు తక్కువపోళ్లా.. సీసీటీవీలు, బ్యాంక్ అకౌంట్లు చెక్ చేసి గాడి సీన్ ఖతం చేసింద్రు.. సజీవంగా ఉన్నోడిని పట్టుకొని 5 నెలలు జైల్లో పడేసింద్రు .ఈ ఫేక్ డ్రామాలో సపోర్ట్ చేసినందుకు వీడి ఇంట్లోళ్లకు కూడా గట్టిగానే బొక్క పెట్టేశారు.



బికినీలో బ్యూటిఫుల్ లేడీ... కేతికా శర్మ

ఇయ్యాలి న్యూస్, సిన్మా, జూలై 22:
'రొమాంటిక్' నుంచి 'సింగిల్' వరకు యంగ్ హీరోలతో లవ్ డ యూత్ ఫుల్ సినిమాలు చేసిన హీరోయిన్ కేతికా శర్మ. ప్రజెంట్ థాయ్ ల్యాండ్ ట్రిప్ ఎంజాయ్ చేస్తోంది.

అబ్బబ్బా అనన్య నాగళ్ల..

అందాలు చూస్తే మతిపోవడం ఖాయం..

ఇయ్యాలి న్యూస్, సిన్మా, జూలై 22:టాలీవుడ్ బ్యూటీ అనన్య నాగళ్ల గ్లామర్ ఒక రేంజ్ లో ఉంటుంది. పొట్టి పొట్టి డ్రెస్సులో కుర్రకారుకు కైపెక్కించడం ఈ అమ్మడుకి అలవాటే. తాజాగా ఈ బ్యూటీ ఫోటో షూట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది

మున్నారా అందాలు... పిచ్చెక్కిపోతున్న పోరగాళ్లు...

ఇయ్యాలి న్యూస్, సిన్మా, జూలై 22: తెలుగులో ఇప్పుడిప్పుడే అవకాశాలు అందిపుచ్చుకుంటున్న మున్నారా తన అందంతో పాటు అభినయం చేసే ఈ భామ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. మరి ఈ బ్యూటీ తాజా ఫోటోలకు పోరగాళ్లు పిచ్చెక్కిపోతున్నారు.

దూసుకుపోతున్న 'లెనిన్'..

మరో మార్క్ అందుకున్న అఖిల్!

ఇయ్యాలి న్యూస్, సిన్మా, జూలై 22: అఖిల్ అక్కినేని లేటెస్ట్‌గా చేసిన సినిమా లెనిన్. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అఖిల్ హీరోగా చేయగా ఆయన సరసన భాగ్యశ్రీ మెరిశారు. పల్లెటూరు బ్యాక్ డ్రాప్ లో రివెంజ్ కథనే ఈ లెనిన్. కథ ప్రారంభం నుంచి చివరి వరకు అద్భుతంగా ఉన్న నేపథ్యంలో బంపర్ హిట్ అందుకుంది. పది రోజుల వ్యవధిలోనే రూ. 100

కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పటికి కూడా విజయవంతంగా థియేటర్లలో నడుస్తోంది లెనిన్. ఈ నేపథ్యంలోనే అఖిల్ ఖాతాలో మరో రికార్డు కూడా నమోదు అయినట్లు తెలుస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యుఎస్ మార్కెట్ లో ఈ మూవీ మంచి కలెక్షన్స్ రాబడుతోంది. నార్త్ అమెరికాలో లెనిన్ సినిమా ఎనిమిది లక్షల డాలర్లు క్రాస్ చేసింది. ఈ మేరకు చిత్ర బృందం కూడా వెల్లడించింది. ఈ ఊపు ఈ నెల చివరి వరకు ఉంటుందని చెబుతున్నారు.

ఐదుపదులు దాటినా పాతికేళ్ల అమ్మాయిలా..

ఇయ్యాలి న్యూస్, సిన్మా, జూలై 22:మలైకా అరోరా.. ఐటెం సాంగ్స్ తో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ను సొంతం చేసుకుంది. డాన్సర్?గా ఎన్నో చిత్రాలతో చేసి అలరించింది. తన అందంతో కట్టిపడేస్తూ..మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ.. తాజాగా మరో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి.

'మారెమ్మ' రిలీజ్ డేట్ ప్రకటించిన మూవీ మేకర్స్.. పవర్ ఫుల్ పోస్టర్ విడుదల

ఇయ్యాలి న్యూస్, సిన్మా, జూలై 22:
మాస్ మహారాజా రవితేజ సోదరుడు రఘు కుమారుడు మాధవ్ భూపతిరాజు టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ రూరల్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ'. వాస్తవ ఘటనల ఆధారంగా, తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు దేవతలపై ప్రజలకు ఉండే నమ్మకాల నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది.

మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తుండగా, మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బంగారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో మూవీ మేకర్స్ తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా వెల్లడించారు.

'మారెమ్మ' తల్లి దీవెనలతో గణేష్ చతుర్థి వీకెండ్ సందర్భంగా సెప్టెంబర్ 10న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకువస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

బతుకు భారమై.. పెళ్ళాం, పిల్లలను చంపి
తానూ ఖతమైపోయిన తండ్రి!

ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22:
కష్టమొస్తే కాలమే మారుతుందని ఆశపడాల్సిన చోట... కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కుటుంబాన్నే చేతులారా బలితీసుకున్న ఈ ముచ్చట మైసూరులో అందరి దిల్లు బావురుమనేలా చేసింది. హరీష్ అనే వ్యక్తికి అప్పుల బాకీలు ఎక్కువై దిమాగ్ పనిచేయక, రాత్రికి రాత్రే ఘోరమైన ప్లాన్ వేసిండు. కన్నోళ్లని కంటికి రెప్పలా చూసుకోవాల్సింది పోయి, భార్య, ఇద్దరు బుజ్జి పాపల నోటికి ప్లాస్టర్లు వేసి ఊపిరాడకుండా చేసి చంపేసిండు. ఆ తర్వాత తానూ పై అంతస్తులో ఉరివేసుకుని ఖతమైపోయిండు.

చనిపోయే ముందు లాకర్ తాళాలు, ఆస్తి పత్రాలు ఎవరికి ఇవ్వాలో రాసిపెట్టిండు కానీ... అయ్యో పాపం,



ఆ పసిపాపలు ఏం పాపం చేసింద్రని అంత దారుణంగా ప్రాణాలు తీసిందో అర్థం కాక బస్తీ మొత్తం కన్నీళ్లు పెట్టుకుంటుంది.

కష్టాలు ఎవరికి రావు భయ్యా..అంతమాత్రాన ప్రాణాలు తీసుకోవడం, పసిపిల్లల ఊపిరి తీయడం ఎంతవరకు న్యాయం చెప్పండి..

వామ్మో మరీ ఇలా ఉన్నారేంటక్కా..
చీర కొనివ్వలేదని.. భర్తను కుక్కర్‌తో కొట్టి చంపేసింది!

ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22: పెళ్లి, సంసారం అన్నాక చిన్న చిన్న ఖిచ్‌ఖిచ్‌లు నడవడం కామన్ భయ. కానీ ఆ చీర పంచాయితీ ఎంతకి పోయిందంటే... ఒకరి ప్రాణమే తీసేసింద్రు..మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో హరేరామ్ సింగ్, సునీతా దేవి అనే కపుల్ ఉండేటోళ్లు. మొన్న సాయంత్రం "నాకు నయా చీర కావాలి" అని భార్య అడిగితే, భర్త "ఇప్పుడు కుదరదు" అని జరా నై బోలిండు. అంతే.. భార్యకి ఏక్ దమ్ దిమాగ్ ఖరాబ్ అయి, కిచెన్‌లో ఉన్న ప్రెషర్ కుక్కర్ తెచ్చి భర్త తలపై గట్టిగా దంచేసింది. పాపం ఆ భర్తకు అంగవైకల్యం ఉండి మంచానికే పరిమితం కావడంతో తిరగబడి దాడి కూడా చేయలేకపోయింది. దాంతో ఆమె అతని గొంతు పిసికి ఖతం చేసింది. పోలీసులు రాగానే అమ్మడు గ్రేట్ డ్రామా స్టార్ట్ చేసి, పోలీసోళ్లను తిప్పాలని చూసింది. కానీ అక్కడే ఉన్న వాళ్ల 7 ఏళ్ల చిన్నోడు అసలు ముచ్చట అంతా పూసగుచ్చినట్టు చెప్పేసిందొకటే సారి.. దాంతో మేడమ్‌ని జైలుకి పంపింద్రు.



క్యాబ్ ఎక్కిన జోడి.. వెనక సీట్లో నుంచి
ఆ సౌండ్స్.. డ్రైవర్ తిరిగి చూస్తే..!



ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 22:
నయా గాడీ, దిల్ దోస్తీ, పక్కా లవ్ మూడ్.. మన హైదరాబాద్‌లాంటి సిటీల ఒక క్యాబ్ లోపల ఓ కపుల్ హాలత్ మస్తు కలర్‌ఫుల్‌గా మారే. బ్యాక్ సీట్లో మనోళ్ళు రొమాన్స్‌ల మునిగిపోతుంటే, పాపం డ్రైవర్ భయ్యాకు మతిపోయింది.."ఇది బండి భయా, బెడ్‌రూమ్ కాదు... జర పద్ధతిగా కూర్చోవ్రి!" అని నైస్‌గా నిలదీసిండు. డ్రైవర్ ఇచ్చిన మైండ్ బ్లాకింగ్ షాక్‌కి మన ప్యార్ పంక్షీలు లవ్‌కి పాజ్ పెట్టి గుప్‌చుప్ అయ్యింద్రు. వీడియో చూసిన నెటిజన్లు మాత్రం..."అరెరే, లవర్స్ పర్సనల్ స్పేస్‌ను పాడుచేసింద్రు" అని కొందరు రకరకాల కామెంట్లతో రచ్చ రచ్చ చేస్తున్నారు. అయినా లవ్ చేసేటోళ్ళకి ఒక హద్దు, డ్రైవర్ కి ఒక గిద్దు ఉన్నప్పుడే కదా సిటీ లవ్ స్టోరీలు కలర్‌ఫుల్‌గా ఉంటే!

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396